మన మాట వార్త

TELANAGANA సంపుటి 17 సంచిక 196

PRGI NO. TGTEL/26/A8779

ప్రతి పదం ప్రజల పక్షం

సోమవారం | 16 నవంబర్ | 2026 | పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

హైదరాబాద్‌పై చలి పంజా..

14 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రతలు!



హైదరాబాద్‌లో ఘనంగా జరిగిన 'ఆకాశంలో ఒక తార' ప్రీ రిలీజ్ వేడుక







రూ. 22 కోట్ల ప్రభుత్వ భూమిపై ఉన్నతస్థాయి విచారణ

రంగంలోకి సీసీఎల్‌ఏ రెవెన్యూ మరియు ఇంటెలిజెన్స్!

గాజులరామారం సర్వే నంబర్లు 345/1, 345/2పై ఆరా.. ఆక్సిజన్ పెర్ల్ నిర్మాణాల చుట్టూ ముదురుతున్న అనుమానాలు!





గాజులరామారం భూములపై సర్కారు నజర్!

రూ.22 కోట్ల భూమి గుట్టు రట్టు కానుందా?

సీసీఎల్‌ఏ విచారణతో కదిలిన భూవ్యవహారం!

ఆక్సిజన్ పెర్ల్ నిర్మాణాలపై ఉన్నతస్థాయి ఆరా!

345/1.. 345/2.. ప్రభుత్వ భూములపై అసలేం జరిగింది?

కుత్బుల్లాపూర్ మన మాట సిటీ డెస్క్ : గాజులరామారంలోని కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూముల వ్యవహారం ఇప్పుడు కీలక మలుపు తిరుగుతున్నట్లు సమాచారం. ప్రభుత్వ భూముల పరిరక్షణకు సంబంధించిన ఈ వ్యవహారంపై సీసీఎల్‌ఏ సీసీఎల్‌ఏ, రెవెన్యూ మరియు ఇంటెలిజెన్స్ విభాగాలు కలిసి విచారణ చేపడుతున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ఇప్పటికే స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసిన ఈ భూవ్యవహారం ఇప్పుడు ఉన్నతస్థాయి దర్యాప్తు పరిధిలోకి వెళ్లిందనే వార్తలు ఆసక్తి రేపుతున్నాయి.


345/1.. 345/2 సర్వే నంబర్లపై ప్రత్యేక దృష్టి!

కుత్బుల్లాపూర్ రెవెన్యూ మండలం గాజులరామారం పరిధిలోని సర్వే నంబర్ 345/1లో సుమారు 5 ఎకరాలు, సర్వే నంబర్ 345/2లో 4.7 గుంటల ప్రభుత్వ భూమి ఉన్నట్లు గతంలో వెలుగులోకి వచ్చిన అంశా లపై అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ భూములకు సంబంధించిన రెవెన్యూ రికార్డులు, యాజమాన్య వివరాలు, హద్దులు, గతంలో జరిగిన లావాదేవీలపై సమగ్రంగా ఆరా తీస్తున్నట్లు సమాచారం.

ఆక్సిజన్ పెర్ల్ నిర్మాణాలపై ఆరా!

ఈ సర్వే నంబర్ల పరిధిలోని భూములకు సమీపంలో ఆక్సిజన్ పెర్ల్ పేరుతో జరుగుతున్న నిర్మాణాలు ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశంగా మారాయి. నిర్మాణా లకు సంబంధించిన భూమి హక్కులు ఏమిటి? లింక్ డాక్యుమెంట్లు సక్రమంగా ఉన్నాయా? ప్రభుత్వ భూమి హద్దులు ఎక్కడ ఉన్నాయి? ప్రైవేటు భూమి పేరుతో ప్రభుత్వ స్థలం కలిసిపోయిందా? అనే కోణాల్లో విచారణ జరగాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

రూ.22 కోట్ల భూమి.. రికార్డుల్లో ఏముంది?




స్థానికంగా వినిపిస్తున్న అంచనా ల ప్రకారం సుమారు 2,300 గజాల ప్రభు త్వ భూమి విలువ రూ.22 కోట్ల వరకు ఉం టుం దని ప్రచా రం జరు గుతోంది. అయితే ఈ విస్తీర్ణం, మార్కె ట్ విలువ, భూ మి యాజమా న్య హక్కు లను అధికా రిక రికార్డుల ద్వారా నిర్ధారించాల్సి ఉంది. ఇంతటి విలువైన ప్రభుత్వ ఆస్తికి సంబంధించి ఏవైనా అక్రమాలు జరిగా యా? భూమి హద్దుల్లో మార్పులు చోటుచేసు కున్నాయా? రికార్డుల్లో ఏమైనా వ్యత్యాసాలు ఉన్నాయా? అన్నది విచారణలో తేలాల్సి ఉంది.

అధికారుల పాత్రపైనా ప్రశ్నలు!


ప్రభుత్వ భూముల పరిరక్షణ బాధ్యత రెవెన్యూ యంత్రాంగంపై ఉంటుంది. అలాంటప్పుడు ఇంతటి విలువైన భూముల విషయంలో గతం లో ఏం జరిగింది? భూమి వివరాలు అధికా రుల దృష్టికి వచ్చాయా? క్షేత్రస్థాయి పరిశీల నలు జరిగాయా? నిర్మాణాల సమయంలో సంబంధిత శాఖలు భూమి యాజమాన్యాన్ని పరిశీలించాయా? అనే ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి.

విచారణలో అసలు నిజాలు బయటపడతాయా?

సీసీఎల్‌ఏ, రెవెన్యూ డిపార్ట్మెంట్ విభాగాల విచారణలో భాగంగా భూమికి సంబంధించిన అసలు రికార్డులు, సర్వే వివరాలు, పత్రాలు, సంబంధిత అధికారుల పాత్ర వంటి అంశాలు పరిశీలనకు వచ్చే అవకాశం ఉంది. అయితే విచారణ పరిధి, ఇప్పటివరకు సేకరించిన వివరాలు, తదుపరి చర్యలపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.ప్రభుత్వ భూమి విషయంలో ఎవరు తప్పు చేసినా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నదే ప్రజల డిమాండ్.



ఇప్పటికే వెలుగులోకి వచ్చిన ఈ వ్యవహారంపై ఉన్నతస్థాయి విచారణ జరుగుతున్నట్లు వస్తున్న సమాచారం నేపథ్యంలో పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడయ్యే అవకాశముందని స్థానికులు ఆశిస్తున్నారు.ప్రభుత్వ భూమి ప్రజల ఆస్తి.. దాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే!



గాజులరామారం రూ.22 కోట్ల భూవ్యవహారం లో అసలు నిజాలు ఏమిటి? విచారణలో ఎవరి పాత్ర బయటపడనుంది? అధికారిక నివేదిక ఎలాంటి సంచలన విషయాలను వెల్లడిం చనుంది? వేచి చూడాలి!